బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం

హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీకి దక్కిన అరుదైన గౌరవం

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4: బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష విప్‌గా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అరుదైన గౌరవం జరిగింది. ప్రజల అభిమానంతో పాటు పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో తనదైన శైలిలో ముందు వరుసలో నిలబడి, క్రమశిక్షణతో పని చేస్తున్న తీరును చూసి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లు ఈ అవకాశాన్ని కల్పించడం పట్ల కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో మరింత నూతనోత్తేజం నెలకొన్నది. దీనికి తోడు అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మెజార్టీని సంపాదించుకొని తన సత్తాను చాటడంతో పాటు పార్టీ శాసనసభ విప్‌గా మరో అవకాశాన్ని పొందడం పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తీరుతో రాబోయే రోజుల్లో తెలంగాణ శాసనసభలో పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటించి పార్టీ ప్రతిష్టతను మరింత పెంపొందించేందుకు అహర్నిశలు పని చేస్తానని ఎమ్మెల్యే, శాసనసభ పక్ష విప్ కేపీ వివేకానంద్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీసీతారామచంద్రస్వామికి 30 కేజీల వెండి విరాళం

కూకట్‌పల్లిలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారి ఆలయానికి వెండి దర్వాజల కోసం శ్రీరాధాకృష్ణమూర్తి దంపతులు 30 కేజీల వెండిని విరాళంగా అందజేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులమీదుగా మంగళవారం విరాళం వెండిని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలను అభినందించారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవివిరంగారావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 4

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి ముత్యాపాగ శ్రీనివాస్ మాదిగ కోరారు. మంగళవారం కూకట్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఎల్‌బీ స్టేడియం నుంచి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే లక్షల డప్పులు, వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదిగల భవిష్యత్‌కై నిర్వహిస్తున్న ఈ మహా ప్రదర్శనకు కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న మాదిగ బిడ్డలంతా చంకకు డప్పు వేసుకుని ఎల్‌బీ స్టేడియం చేరుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జీడిమెట్ల సత్యనారాయణ, డోలక్ నర్సింగ్‌రావు, సాల్మన్, కురువయ్య, బాలాపీర్, రమేశ్, ఈశ్వర్, అంబేద్కర్ నగర్ అధ్యక్షుడు మధురాజు, కార్యదర్శి బాలస్వామి, రాము, దగ్గుబాటి వెంకటేశ్, పలువురు మాదిగ సోదరులు పాల్గొన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 4

లక్షల డప్పులు, వేల గొంతులు దండోరా మహా ప్రదర్శన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మహా ప్రదర్శన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్ తదితరులు

బాలానగర్, ఫిబ్రవరి 4 : నగరంలో ఈ నెల 7వ దీన ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్షల డప్పులు, వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన వాల్ పోస్టర్‌ను ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆవిష్కరించారు. మంగళవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ ఇన్‌చార్జి మంద మధుకర్ మాదిగ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా హస్తమ్‌పేట అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, బీసీ సంఘాల నాయకులు కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎంఆర్‌పీఎస్ తలపెట్టిన లక్షల డప్పులు, వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మక్కల నర్సింగ్, బ్యాగరి నర్సింహ, బుర్ర యాదగిరి, గడ్డం నర్సింగ్‌రావు, మేకల హరినాథ్, రాజుగౌడ్, శ్రీను, పోచయ్య, నవీన్‌కుమార్, శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-25 ప్రిబుకింగ్‌కు విశేష స్పందన

కస్టమర్లకు అందించిన నటి రశ్మి గౌతమ్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్-25 సిరీస్‌కు ప్రిబుకింగ్‌కు విశేష స్పందన లభించిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో మంగళవారం సామ్‌సంగ్ ఇండియా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రిబుకింగ్ చేసుకున్న ఎంపిక చేయబడిన కస్టమర్లకు నటి రశ్మిగౌతమ్ చేతులమీదుగా ఈ మొబైల్‌ను అందించారు. ఈనెల 7న అధికారికంగా లాంచ్ చేయాల్సి ఉన్నప్పటికీ సిరీస్‌కు వచ్చిన స్పందన కారణంగా ఈ ఈవెంట్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

– సిటీబ్యూరో, ఫిబ్రవరి 4(నమస్తే తెలంగాణ)

సున్నం చెరువును తోడేస్తున్న జలగలు

- యథేచ్ఛగా కొనసాగుతున్న ట్యాంకర్ల దందా
- మేయర్ ఆదేశాలు సైతం బేఖాతర్

చెరువులో వేసిన బోర్ల ద్వారా ట్యాంకర్లలోకి నీటిని నింపుతున్న నిర్వాహకులు

అల్లాపూర్,ఫిబ్రవరి4: వేసవి కాలం ప్రారంభం కావడంతో నీటి అవసరాలు రోజు రోజుకు పెరుగుపోతున్నాయి. ఇండ్ల భవనాల్లోని నీటి వనరులు సరిపోక ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేస్తుంటారు. కానీ ట్యాంకర్ల నిర్వాహకులు ఆ నీటిని ఎక్కడి నుంచి తెస్తున్నారో ఎవరూ గమనించరు. దీనిని పట్టికుకోకుండా ఆ నీటిని వినియోగిస్తే అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉన్నది. ట్యాంకర్ల నిర్వాహకులు నీటిని నిల్వుంచే ట్యాంకర్ నిండా పాచు పేరుకుపోయినా పట్టించుకోకుండా నీటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అల్లాపూర్ డివిజన్ సున్నం చెరువు పరిధిలోని ట్యాంకర్ల డ్రైవర్లు సైతం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. సున్నం చెరువుని కేంద్రంగా మార్చుకుని అక్రమంగా బోర్లు వేసి అందులో నీటితో జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. అక్రమంగా కరెంటు మోటర్లు, పైపులను ఏర్పాటు చేసుకుని ఏకంగా వాల్టా చట్టానికే తూట్లు పొడుస్తున్నారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి మండలాల పరిధిలో ఉన్న సున్నం చెరువులో ఈ నీటి దందా బాహాటంగా కొనసాగుతున్నది. ఇందుకోసం వారు చెరువు పరివాక ప్రాంతాల్లో మోటర్లు పెట్టి అవి కనపడకుండా ఒడ్డును మట్టితో చదును చేశారు. ఈ వ్యాపారం రోజుకు సుమారు 100పైగా ట్యాంకర్ల వరకు సాగుతున్నాయి. ఈ నీటిని ట్యాంకర్ల ద్వారా నగరంలోని పలు వాణిజ్య అవసరాలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇష్టానుసారంగా నీటిని తోడేయడంతో స్థానికంగా ఉండే బస్తీవాసుల బోర్లలో నీరు అడుగంటిపోయి నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ట్యాంకర్లలోకి నీటిని నింపుతున్న నిర్వాహకులు

మేయర్ ఆదేశాలు బేఖాతారు..

ఇటీవల నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అల్లాపూర్ డివిజన్‌లో పర్యటించారు. ఈ నేపథ్యంలో సున్నం చెరువు సమీపంలో ఉండే పద్మావతినగర్ బస్తీకి చెందిన మహిళలు పెద్దఎత్తున మేయర్‌ను కలిసి నీటి కష్టాలపై తమ గోడువెలిబుచ్చారు. లోఫ్రెజర్ కారణంగా సరిపడా నీరు కాకపోడంతో తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నామని, దీని తోడు బోర్లలో సైతం నీరు అడుగంటిపోయి తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇక సున్నం చెరువులో కొందరు బోర్లు వేసి అక్రమంగా నీటిని తరలిస్తుండటంతో భూగర్భ జలాలు అంతరించిపోతున్నాయని మేయర్‌కు మహిళలు ఫిర్యాదు చేశారు. వారి మాటలు విన్న మేయర్ అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అక్రమంగా నీటిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారి పనితీరు పట్ల విమర్శలు వెలువెత్తున్నాయి. ఈ విషయం పై శేరిలింగంపల్లి తహసీల్దార్‌ను వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా.. ఆయన స్పందించలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నీటి దందాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని కూకట్‌పల్లి ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకానామిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ ఇన్ డిజిటల్ ఏజ్ అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, అత్యాశకు పోయి డబ్బులు పొగొట్టుకుంటున్నారన్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని, తల్లిదండ్రులకు, సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 4

ఆశ వర్కర్ల సేవలు సంతృప్తి కరం

బాలానగర్, ఫిబ్రవరి 4:ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న ఆశ వర్కర్లకు అండగా ఉంటానని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రజల ఆరోగ్యం కోసం వారు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. వారు అందిస్తున్న సేవలకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు గర్భిణులకు విశేష సేవలందిస్తున్నారని తెలిపారు. గర్భిణులకు ఎలాంటి ఆపద రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

SHREE UMA DEGREE & PG COLLEGE
Affiliated to Osmania University (Co-Education)
Plot No.11, Sardar Patel Nagar, Hydernagar, Near JNTU Metro Station, Hyd-85. Ph: 9666640695
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS
PRINCIPAL — PG with Minimum 10 Yrs of Experience is required in Degree Colleges.
LECTURERS — Commerce, Management, English and Sanskrit.
ELIGIBILITY — PG in Concerned Subject with Minimum 55% of Marks is required. Interested Candidates may send their resume with in 10 Days.
Email ID: umacollege2011@gmail.com
Sd/- SECRETARY/CORRESPONDENT

శ్మశానవాటికల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

గౌతంనగర్ శ్మశాన వాటికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ అధికారులు

బాలానగర్, ఫిబ్రవరి 4: పెండింగ్‌లో ఉన్న శ్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ ముస్లిం గ్రేవ్‌యార్డ్, గౌతంనగర్ హిందూ శ్మశానవాటిక, ఎస్సీ శ్మశానవాటిక, శోభనకాలనీ శ్మశాన వాటిక, ముదిరాజ్ శ్మశాన వాటిక, పైప్‌లైన్ రోడ్ ఎస్సీ శ్మశానవాటిక, యాదవ శ్మశాన వాటిక, పార్థీ బస్తీ శ్మశాన వాటికలతో పాటు దీన్‌దయాల్‌నగర్, కార్మిక నగర్‌లలో శ్మశాన వాటిక, మూసాపేట శ్మశానవాటిక, హెచ్‌పీరోడ్ ఎస్సీ శ్మశాన వాటికలను స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు శ్మశాన వాటికలలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని స్థానికులు ఎమ్మెల్యే కృష్ణారావును వేడుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని శ్మశాన వాటికలలో రోడ్లు, బర్నింగ్ ప్లాట్‌ఫాం, ప్రహరీల నిర్మాణం, బోర్‌వెల్ పనులు, మొక్కలు నాటుట పనులను తక్షణమే చేపట్టాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన పనులను సైతం జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి చేయకపోవడం విచారకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు పెండింగ్‌లో పడిపోయాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ససేమిరా అంటుందన్నారు. అభివృద్ధి చేయడంలో ప్రభుత్వానికి సరైన సంకల్పం లేకపోవడం వల్లనే పనులు నిలిచి పోయాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పనులు పూర్తి చేయడం లేదు. కొత్త పనులు సైతం చేపట్టక పోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎనలేని కృషి చేసిందని పేర్కొన్నారు. 14 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు కేటాయించక పోవడం బాధాకరమన్నారు. గతంలో తాను ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు శ్మశాన వాటికల పెండింగ్ పనుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఫతేనగర్ డివిజన్ ప్రజల కోసం తాను ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవు రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, నాయకులు కె. రాములు, సుధర్శన్‌రెడ్డి, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, కన్నయ్య, సుధాకర్‌రెడ్డి, కంచి మహేందర్, కంచి స్వామి, దత్తారావు, శశి, సలావుద్దీన్, బాగయ్య, గౌస్, రాము,రాజ్‌కుమార్, సతీశ్, కుమార్, ఉమావతిగౌడ్, జ్యోతి గౌడ్, శిల్పా గౌడ్, కీర్తి, బాలమణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

కేపీహెచ్‌బీ కాలనీ/మాదాపూర్, ఫిబ్రవరి 4:విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు 'సమస్యల పరిష్కార వేదిక'ను నిర్వహించనున్నట్లు కేపీహెచ్‌బీ కాలనీ ఏడీఈ మాణిక్యం తెలిపారు. ఈనెల 6న కేపీహెచ్‌బీ కాలనీలోని వి డ్యుత్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఉద యం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందన్నారు. ఈ వేదికపై సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్, టెక్నికల్, ఫైనాన్స్, కన్‌జూమర్ మెంబర్‌లు అందుబాటులో ఉంటారని, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

– మాదాపూర్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికగా ఈ నెల 6 వ తేదీన విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్జూమర్ గ్రీవెన్సెస్ సమావేశాన్ని విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్జూమర్ ఎఫైర్‌లు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు వారి యొక్క దీర్ఘ కాలికముగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చు తగ్గుల సమస్యలకై దయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొండాపూర్ డివిజన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి తగు పరిష్కారం పొందగలరని అధికారులు తెలిపారు.

గుర్రపు డెక్క తొలగింపు



పనులను ప్రారంభిస్తున్న పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 4: చెరువులలో గుర్రపు డెక్క పెరుగుతుండటంతో దోమల వ్యాప్తి చెంది పరిసర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు యంత్రాల సాయంతో తొలగింపు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా గుర్రపు డెక్క తొలగింపు పనులను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్‌తో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో తగు చర్యలు చేపడుతూనే... డెక్కను శాశ్వతంగా తొలగించేలా యంత్రాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అధికారులు పనులను తగు విధంగా పర్యవేక్షించి సకాలంలో పూర్తి చేయాలని, దోమల బారి నుంచి ప్రజలకు ఉపషమనం కల్పించాలని గాంధీ సూచించారు.

ఆస్తిపన్ను 100శాతం వసూలే లక్ష్యంగా పనిచేయాలి

దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్

దుండిగల్, ఫిబ్రవరి 4: నూరు శాతం ఆస్తి పన్ను వసూలే లక్ష్యంగా బిల్‌కలెక్టర్లు పనిచేయాలని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్ అన్నారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. మంగళవారం ఆయన మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు, బిల్‌కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో 100శాతం ఆస్తిపన్ను వసూలు చేయడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా అసెస్‌మెంట్ చేయాల్సినవి, ఇప్పటికే అసెస్‌మెంట్ పూర్తిచేసిన వాటిని గుర్తించి వెంటనే ఆస్తి పన్ను విధించాలని, ప్రతిరోజు ఉదయం 8గంటల వరకు టాక్స్ కలెక్షన్‌కోసం సిబ్బంది ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. మున్సిపాలిటీలోని ప్రజలందరూ ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ జి.ప్రభాకర్, మేనేజర్ లక్ష్మయ్యతో పాటు వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు,సిబ్బందితో సమావేశమైన దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ వేంకటేశ్వర్‌నాయక్

PUBLIC NOTICE
The Public in General is hereby notified that my client DODDAPANENI SIVA RAM PRASAD, S/o D.TATHAIAH have entered into an Agreement of sale with Sri. VERAPANENI VIDYA SAGAR, S/o. V.ANJANEYULU to purchase below mentioned schedule property from and paid substantial amount towards part of the sale consideration.
Any person having any claim, right, share, title and interest over the schedule property and or objections for the said sale transaction, shall lodge his /her objections in writing with support documents with the undersigned within (7) days from the date of publication of this notice. Otherwise my clients shall proceed with the sale transaction by getting the sale deed executed and registered. The objections if any received thereafter shall not be entertained.
SCHEDULE OF PROPERTY
All that the Plot No.118, admeasuring 200.0 sq.yds., or 167.20 Sq. mtrs., in Sy. No.33, situated at Bhachupally Village & Mandal, Medchal-Malkajgiri District (previously Quthbullapur Mandal,Rangareddy District), T.S., bounded by NORTH : Plot No.117 SOUTH : Plot No.119, EAST : Plot No.123 and WEST : Road.
Sd/- G.VENUGOPALREDDY
Advocate
Plot No.33, Vasanth Nilayam
Nizampet , Bhachupally,
Hyderabad-90
Mobile:9866356629

PUBLIC NOTICE
Under the instructions of my client, Mrs.B.Lakshmi, this notice is hereby given to the general public that my client is the owner of the property being Entire premises bearing Municipal House No. 2-56/33/6/B (PTI No.1129917925) in Sy.no.62, consisting of Ground, First, Second, Third and Fourth floor, with a total built up area of 7995 Sft of RCC Roof, admeasuring 196.44 Sq.yds, Situated at Sainagar, Khanamet Village, Serilingampally Mandal, under GHMC Chandanagar Circle, Ranga Reddy District having purchased the same vide Registered Sale Deed bearing document no. 4616 of 2024 dated 04.03.2024 from Mrs.Sangeeta Agarwal, Mr.Krishna Agarwal and Mr.Guru Govind Agarwal.
Mr.B.Venkatesh was the pattadar of land admeasuring Ac. 0-05 gts, in Sy.no.62 of Khanamet Village, Serilingampally Mandal, Ranga Reddy District in-turn Mr.B.Venkatesh has executed Registered Gift Settlement Deed doc no. 3874 of 2012 dated 04.04.2012 in favour of his wife Mrs.B.Laxmi in-turn Mrs.B.Laxmi has executed a Registered Sale Deed bearing document no. 9323 of 2020 dated 12.08.2020 in favour of Mr.Guru Govind Agarwal, Similarly, Mrs.B.Laxmi has executed a Registered Sale Deed bearing document no. 9325 of 2020 dated 12.08.2020 in favour of Mr.Krishna Agarwal and Similarly, Mrs.B.Laxmi has executed Registered Sale Deed bearing document no. 9327 of 2020 dated 12.08.2020 in favour of Mrs.Sangeeta Agarwal.
Mrs.Sangeeta Agarwal, Mr.Krishna Agarwal and Mr.Guru Govind Agarwal together have executed a Registered Sale Deed bearing document no. 4616 of 2024 dated 04.03.2024 in favour of Mrs.B.Lakshmi for the sale of entire property.
Further, my client intends to avail a loan and hence if any person/s or institution is having any valid objections, interest, right, claims or title over the property mentioned herein above, they may contact the undersigned with all the relevant supporting documents within a period of 07 days from the date of this notice; failing which my client, Mrs.B.Lakshmi, will proceed with the transaction and objections if any; received thereafter, will not be considered.
Date: 04.02.2025
Sd/- SRIRAM REGANI,
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code # 500003. Contact # 9849781090

మరమ్మతుల్లేక చీకట్లో వీధులు

- శేరిలింగంపల్లి జోన్‌లో ఏడాదిగా మరమ్మతులకు నోచుకోని విద్యుత్ దీపాలకు
- వెలగని వీధి దీపాలు 15వేలకు పైనే..

హెచ్‌నీయూ డిపో ఎదుట విద్యుత్ స్తంభాలు

మియాపూర్, ఫిబ్రవరి 4: వీధిదీపాల నిర్వహణను విస్మరించడంతో వీధులు చీకట్లు కమ్ముకుంటున్నాయి. అసలే చైన్‌స్నాచింగ్‌లు, దొంగల భయం, వీధికుక్కల దాడి, గంజాయి బ్యాచుల వీరంగంతో హడలెత్తుతున్న నేపథ్యంలో వీధిదీపాలు లేకపోవడం మరింత ఆందోళనను రేకెత్తిస్తున్నది. ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో వీధిదీ పాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రధానంగా బస్తీవాసులు బిక్కుబిక్కుమంటూ రాత్రి వేళల్లో రాకపోకలు సాగిస్తున్నారు. జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ, ఆర్సీపురంపటాన్‌చెరు సర్కిళ్లలో సుమారు 15వేల వీధిదీపాలు పని చేయడం లేదు. సుమారు ఏడాది కాలంగా అవి నిర్వహణకు నోచుకోకపోవడంతో వీధులు చీకట్లో మగ్గుతున్నాయి. వెలగని వీధిదీపాలలో అత్యధికంగా యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోనే 4వేలకు పైగా ఉన్నట్లు అంచనా. వీటి నిర్వహణకు సంబంధించి బల్డి యా ఉన్నత కార్యాలయం నుంచి బడ్జెట్ లా వాదేవీలు జరుగుతుండగా, గుత్తేదారుల కేటాయింపు సైతం అవుతున్నది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులను పర్యవేక్షించి వీధిదీ పాలకు మరమ్మతులు చేయించుకోవాల్సిన బా ధ్యత జోన్ లోని ఎలక్ట్రికల్ విభాగానిదే. అయితే ఇటీవలి కాలంలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయించగా.. జోన్ వ్యాప్తంగా సుమారు 13-15వేల వరకు విద్యుత్ దీపాలకు మరమ్మతులు అవసరంగా గుర్తించారు. సుమారు ఏడాది కాలంగా ఎటువంటి నిర్వహణ లేక వేలాది వీధి దీపాలు పని చేయక స్థానిక ప్రజలు రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శేరిలింగంపల్లి జోన్‌లోని నాలుగు సర్కిళ్లలో కలిపి మొత్తం 72వేల వరకు వీధి దీపాలున్న